ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -223 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 13 జూన్ 2025

# మృత్యు విహంగం

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

**242 మంది దుర్మరణం**



- టేకాఫ్ తర్వాత ఐదు నిమిషాలకే దుర్ఘటన
- మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో 61 మంది విదేశీయులు.. 169 మంది భారతీయులు..
- ఇద్దరు పైలెట్లు పది మంది కేబిన్ సిబ్బంది వి
- మాన దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..
- యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలకు ఆదేశం..
- ఆస్పత్రుల్లో బాధితులకు హోంమంత్రి అమిత్ షా పరామర్శ

2 లో

## మృత్యుంజయుడు రమేష్





గాంధీనగర్**జూన్ 12 ఆంధ్ర ప్రగతి :**
మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి



### గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి చెందినట్లు ప్రకటన

ఆగస్ట్ 2016 నుంచి సెప్టెంబర్ 2021 వరకు గుజరాత్ సీఎంగా బాధ్యతలు
సంక్షేమ పథకాలతో పాలనలో తనదైన ముద్ర



# సుపరిపాలనలో మొదటి అడుగు...

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు**



సంక్షేమ పథకాల జోరు.. అభివృద్ధి పనుల్లో వేగం: ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం
ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి
'పేదల సేవలో' నుంచి 'తల్లికి వందనం' వరకు పలు పథకాలు ప్రారంభం
మెగా డీఎస్సీ, పెట్టుబడులతో ఉపాధి కల్పన దిశగా అడుగులు
ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత
రాజధాని, పోలవరం పనులకు మళ్లీ ఊపు
67.27 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు
ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు
గత ప్రభుత్వం కన్నా 24.65 లక్షల మంది విద్యార్థులకు అదనంగా లబ్ధి
పథకం కోసం రూ.10,091 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.1,346 కోట్లు కేటాయింపు

2లో

## తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

: 36 మంది అధికారులకు కొత్త పోస్టింగ్‌లు

హైదరాబాద్ కొత్త కలెక్టర్‌గా హరిచందన దాసరి నియామకం
పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ జిల్లాల కలెక్టర్ల మార్పు
కీలక శాఖలకు నూతన సారథులు,
తక్షణమే బాధ్యతలు చేపట్టాలని ఆదేశం




2లో.

## కృష్ణంరాజుకు రిమాండ్

జూన్ 26 వరకు రిమాండ్ విధించిన మంగళగిరి కోర్టు
సాక్షి టీవీ లైవ్ షోలో అమరావతి మహిళలను కించపరిచే వ్యాఖ్యలు
ఇప్పటికే రిమాండ్ లో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు



అమరావతి **జూన్ 12 ఆంధ్ర ప్రగతి :**
రాజధాని అమరావతి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ మధ్యాహ్నం ఆయనను కోర్టులో హాజరుపరచగా,మిగతాది 2లో...

## జగన్ అంటే నమ్మకం బాబు అంటే మోసం

పుస్తకాన్ని విడుదల చేసిన వైకాపానేత సజ్జల
-ఏడాదిలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శ




2లో

# మృత్యు విహంగం

గాంధీనగర్**జూన్ 12 ఆంధ్ర ప్రగతి :**
మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలిపోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు





నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

-----

## మోడీ దిగ్భ్రాంతి

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు.



## మృత్యుంజయుడు రమేష్

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 242మందిలో ఒకే ఒక్కడు మృత్యుంజయుడిగా నిలిచాడు. 11 %ూ% సీటులో ప్రయాణిస్తున్న బ్రిటన్ కు చెందిన రమేష్ విశ్వాశ్ కుమార్(38) ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం నుంచి బయటపడి రమేష్ నడుచుకుంటూ వస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రస్తుతం రమేష్ కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించామని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జిఎస్ మాలిక్ తెలిపారు. రమేష్ విశ్వాశ్ కుమార్ బంధువుల కోసం వెతుకుతున్నాడు. అతను ఘోర ప్రమాదం నుంచి బయటపడ్డాడు. టేకాఫ్ అయిన 30 సెకన్ల తరువాత పెద్దశబ్దం వచ్చి %ౌ% ఆతరువాత విమానం కూలిపోయిందని చెప్పాడు. ఇదంతా క్షణాల్లో జరిగిందని వివరించాడు. రమేష్ కు ఛాతీ%ౌ% పాదాలు.. కండ్లపై గాయాలయ్యాయి.

## గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి చెందినట్లు ప్రకటన



గుజరాత్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ (68) గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో కన్నుమూశారు. ఈ విషయాన్ని అధికారులు ధృవీకరించారు. ఆయన ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా విమానం %ూ×%171, అహ్మదాబాద్ నుంచి లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయింది. ప్రమాద సమయంలో రూపానీ విమానంలోని బిజినెస్ క్లాస్ సీటు 2డిలో కూర్చున్నట్లు తెలుస్తోంది.
విజయ్ రూపానీ ఆగస్టు 2016 నుంచి సెప్టెంబర్ 2021 వరకు గుజరాత్ 16వ ముఖ్యమంత్రిగా విశేష సేవలందించారు. తన ప్రశాంత స్వభావం, దృఢమైన పరిపాలనా శైలితో పేరుపొందిన ఆయన, రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి, కోవిడ్ అనంతర పరిస్థితుల నుంచి కోలుకుంటున్న కీలక సమయంలో గుజరాత్‌ను సమర్థవంతంగా నడిపించారు. ఆయన పాలనలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

## తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

హైదరాబాద్ **జూన్ 12 ఆంధ్ర ప్రగతి :**
తెలంగాణ రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ద్వారా మొత్తం 36 మంది ఐఏఎస్ అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. వీరిలో పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులు, జిల్లా కలెక్టర్లు ఉన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్. శ్రీధర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆయనకు గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. లోకేశ్ కుమార్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా, నవీన్ మిత్తల్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్ నియమితులయ్యారు. శశాంక్ గోయల్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి నియమితులయ్యారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా రాజీవ్‌గాంధీ హనుమంతుకు బాధ్యతలు అప్పగించారు. సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు నియమితులయ్యారు. సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఇ.నవీన్ నికోలస్‌ను ప్రభుత్వం నియమించింది.టి. వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ కలెక్టర్‌గా, సృజన మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్‌గా (అదనపు బాధ్యతలు), ఎల్.శివశంకర్ వ్యవసాయ సహకార శాఖ సంయుక్త కార్యదర్శిగా (విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు) నియమితులయ్యారు. సిద్దిపేట కలెక్టర్‌గా కె.హైమావతి, సింగరేణి డైరెక్టర్‌గా పి.గౌతమ్, ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కె.నిఖిల, పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) వల్లూరు క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా పి.ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శిగా ప్రియాంక ఆల, సంగారెడ్డి కలెక్టర్‌గా పి.ప్రావిణ్య, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్ నియమితులయ్యారు.

## కృష్ణంరాజుకు రిమాండ్

ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ నెల 26వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కృష్ణంరాజును గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.
సాక్షి టీవీ ఛానల్‌లో ఈ నెల 6వ తేదీన ప్రసారమైన 'కేఎస్‌ఆర్ లైవ్ షో' అనే చర్చా కార్యక్రమంలో వీవీఆర్ కృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరావతి మహిళల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. అమరావతి వేశ్యల రాజధాని అన్నారు. ఆ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, అత్యంత హేయంగా ఉన్నాయంటూ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా అందాయి.ఈ క్రమంలో, అమరావతి జేఏసీ దళిత నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కృష్ణంరాజును ప్రధాన నిందితుడిగా (ఏ1) పేర్కొన్నారు. కాగా, ఇదే కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న సాక్షి టీవీ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు ఇప్పటికే అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్న విషయం విదితమే. తాజా పరిణామంతో ఈ కేసులో ఇద్దరు పాత్రికేయులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నట్లయింది. ఈ ఘటన మీడియా వర్గాల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## సుపరిపాలనలో మొదటి అడుగు...

రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో గురువారంతో ఏడాది పూర్తి చేసుకుందని.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం ప్రతిరోజూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.
గడిచిన ఏడాది కాలంలో అనేక ఆర్థిక సవాళ్లు, సమస్యలను అధిగమించి పలు కీలక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమల్లోకి తెచ్చినట్టు చంద్రబాబు వివరించారు. 'పేదల సేవలో', 'పెన్షన్లు', 'అన్న క్యాంటీన్లు', 'దీపం-2', 'తల్లికి వందనం', 'మత్స్యకార సేవలో' వంటి ఎన్నో పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చామని తెలిపారు.
యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టామని, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రైవేటు రంగంలోనూ ఉపాధి కల్పనకు పటిష్టమైన అడుగులు వేశామని చంద్రబాబు వివరించారు. రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, 55 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు పలు రైతు అనుకూల నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అర్హులైన రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు.
రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో కీలకమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని సీఎం తెలిపారు. గతంలో నిలిచిపోయిన రాజధాని నిర్మాణ పనులను, పోలవరం ప్రాజెక్టు పనులను తిరిగి గాడిలో పెట్టి వేగవంతం చేశామని పేర్కొన్నారు. దీంతోపాటు, రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే జోన్‌ను సాధించామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించామని వివరించారు.ప్రజల ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏడాది పాలన విజయవంతం కావడానికి సహకరించిన, పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సుపరిపాలనలో తాము వేసిన ఈ తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించిందని, మలి అడుగు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది.
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.
'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు.

## జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం

**పుస్తకాన్ని విడుదల చేసిన వైకాపానేత సజ్జల -ఏడాదిలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శ**

హైదరాబాద్,**జూన్ 12 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో, వైఎస్సార్సీపీ స్పందనగా విమర్శలతో కూడిన పుస్తకాన్ని విడుదల చేసింది. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం' అనే శీర్షికతో ఈ పుస్తకం విడుదలైంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీతో పాటు- పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. గత ఏడాది మూడు పార్టీల కలయికగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయారు. ప్రజల గొంతు వినకుండా, రాజ్యాంగాన్ని విరుద్ధంగా




ఉపయోగించి పాలన చేస్తున్నారని ఆరోపించారు. అలాగే సజ్జల మాట్లాడుతూ.. 2019లో వైఎస్సార్సీపీ ఒంటరిగానే ఘన విజయం సాధించింది. జగన్ తొలి ఏడాది పాలనలో బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశారు. ప్రతి రంగానికి విశ్వసనీయతను అందించారని పేర్కొన్నారు. అయితే, ఈ కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు- పొడిచింది. చంద్రబాబు నాయుడు ఈ వెన్నుపోటు-కు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలను ధ్వంసం చేశారని విమర్శలు గుప్పించారు. ఈ పుస్తకం ప్రజలకు నిజాలను తెలియజేయాలనే ఉద్దేశంతో విడుదల చేశామన్నారు. అందులో పేర్కొన్న అంశాలన్నీ వాస్తవ ఆధారాలపై ఆధారపడ్డాయని, ప్రజలు ఈ సమాచారాన్ని గమనించి నిశితంగా విశ్లేషించాలని వైసీపీ నేతలు కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 13 జూన్ 2025

# వైభవంగా మార్కెట్ యార్డ్ పాలకమండలి ప్రమాణ స్వీకారం.

## -చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు ,వైస్ చైర్మన్ గా రంగ ప్రసాద్ ప్రమాణ స్వీకారం

### -ముఖ్యఅతిథిగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్

















**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది, నంద్యాల మార్కెట్ యార్డు నూతన కార్యవర్గ సభ్యులు రైతులకు అండగా ఉండాలి"-రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.గురువారం మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ సీడ్స్ శాఖ అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్, టిడిపి యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, సీనియర్ రామచంద్రరావు, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాబాన్ తదితరులు పాల్గొన్నారు. మొదట మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు పరిమాణ స్వీకారం చేయగా అనంతరం వైస్ చైర్మన్ రంగ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. రైతులకు చెందిన మార్కెట్ యార్డు స్థలం రైతులకు మాత్రమే ఉపయోగించాలి, లీజు గడువు తీరిన ఖాళీ చెయ్యకుండా 2,700 రూపాయల నామమాత్ర అద్దెకు మార్కెట్ యార్డులోని దాదాపు 25 రూములను గోడౌన్లను కబ్జా చేసుకొని కూర్చున్న ఒక కుటంబం పై విచారణ జరిపి, రూములను స్వాధీన పరుచుకొని నంద్యాల రైతులకు, పేద వ్యాపారులకు అందేలా కృషి చేస్తాం అని రాష్ట్ర మంత్రి ఫరూక్ తెలిపారు.

నంద్యాల మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు మరియు వైస్ చైర్మన్ గా రంగ ప్రసాద్, డైరెక్టర్లుగా స్వామి నాయక్, అజ్మీర్, నూర్ భాషా, నాగ కుమార్, ప్రమీల, విజయ గౌరీ, అనసూయ, నాగలక్ష్మి , లీలావతి, నాగమ్మ , మదర్ సహెబ్ , పబ్బతి రవికుమార్ , సుమలత లు దైవ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు



ఎన్ఎండి ఫరూక్ , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి ,టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవిఆర్ ప్రసాద్ , దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్ లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గుంటుపల్లి హరిబాబు కుటుంబం టిడిపి ఆవిర్భావం నుంచి టీడీపీ లోనే కొనసాగుతూ పార్టీ కోసం అహర్నిశలు వారు చేసిన కృషికి తగిన ఫలితం దక్కిందన్నారు.హరిబాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసి రైతుల సమస్యలు పరిష్కరం కొరకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు , రైతు కుటుంబంలో పుట్టడంతో పాటు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేలా నిత్యం కృషి చేశారన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తన బాధ్యత మరింత పెరిగిందని నంద్యాల ప్రాంత రైతులకు నిత్యం తోడుగా ఉండలాని ఈ సందర్బంగా వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి పాలనలో జరగని అభివృద్ధి ఈ సంవత్సరకాలంలోనే జరిగిందన్నారు. నంద్యాలలో రోడ్లు కాలువల నిర్మాణం, మంచినీటి ట్యాంకులు లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నంద్యాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని అదే విధంగా సభకు హాజరైన ప్రతినిధుల ద్వార వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని ఈ సందర్బంగా మంత్రి ఫరూక్ వారికీ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య అంత్యక్రియలు.

### -పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ.

**ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు జూన్ 12:**పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యు రాము వ్యవస్థాపక అధ్యక్షురాలు సింగనేటి నరసన్న శావల బుజ్జిబాబు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు హెడ్ కానిస్టేబుల్ వీరేష్ ఎం వీరేష్ అనాథ శవానికి ఎమ్మినూరు గోనెగండ్ల బైపాస్ బీసీ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగభద్ర రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు మాధవరం ఎస్సై విజయ్ కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు వివరాల మేరకు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఆదాని విల్మర్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు మృతి చెందిన వ్యక్తి సుమారు 35 సం.లు వయసు ఉంటుందన్నారు బూడిద రంగు జీన్స్ ప్యాంటు టీ షర్టు ధరించినట్లు తెలియజేశారు.వీఆర్వో పుష్పలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని శవంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు దర్యాప్తు పూర్తయిన నేడు ఎమ్మిగనూరు పూలే అంబేద్కర్ ఆశ్రమం వారికి సమాచారం ఇచ్చి స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో
ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు శవానికి పోస్ట్ మార్టం అనంతరం పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ టౌన్ అధ్యక్షులు మల్లెపోగు



అబ్రహం నందవరం మండల అధ్యక్షులు సాతర్ల సల్మాన్ శావల సత్యనందం జై భీమ్ ఎమ్మార్పీఎస్ మ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింపిరి చిన్న పోతప్ప జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ఇన్చార్జి.అనాథ శవానికి అంత్యక్రియలు పూర్తి చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అభివృద్ధి సంక్షేమం దిశగా కూటమి సుపరిపాలన.

### -నీటి సంఘం చైర్మన్ సూర్య రామ.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జూన్ 12:** ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దిశగా సుపరిపాలన అందిస్తున్నదని నీటి సంఘం చైర్మన్ సూర్య రామా మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శిరివెళ్ల మండల కేంద్రంలోని పెద్దమ్మ మోరి సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి అభిమానులు భారీ కేక్ కట్ చేసి ఏడాది పాలన పై విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సురా రామ ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సారథ్యంలో ప్రత్యేకమైన అభివృద్ధి ప్రణాళికతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. గత వైసీపీ పాలకులు చేసిన తప్పులు సరిచేసి, ప్రజా సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, ప్రజల అభిప్రాయలకు విలువిస్తూ వారి ఆలోచనలు, ఆకాంక్షలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతున్నదని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు, నేరాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్న లక్ష్యంతో కూటమి పాలన సాగిస్తుందన్నారు. రాబోయే కాలంలో








మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అళ్లగడ్డ నియోజకవర్గములో ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ ప్రజా రంజక పరిపాలన కొనసాగిస్తున్నట్టు వారు ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ ఈసీ మెంబర్ కొత్తపేట జిక్రియా ఉల్లి మోహన్ ఉల్లి ప్రసాద్ అల్లా బకాష్ కొత్తపేట హరీష్ భాష కొత్తపేట జిక్రియా ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**-యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లక్ష్యాన్ని పూర్తి చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 12:**
ఈ నెల 13వ తేదీన బెలుం గుహల్లో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ సమష్టి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ శుక్రవారం బెలుంగుహల్లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై యోగాసనాలలో పాల్గొని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డీఓ, జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల స్థలాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రదేశాలు నమోదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత ప్రదేశాల్లో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏ విధంగా అయితే యోగ నిర్వహిస్తామో అదే విధంగా ఈ నెల 14వ తేదీన ఉ.7గం.ల నుండి



ఉ.8.గం.ల వరకు డెమో నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని యోగ మాస్టర్ ట్రైనర్స్ కు అందజేసి యోగ కార్యక్రమంలో పాల్గొనే వారి కోసం గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేశ ప్రధాని దేశం మొత్తం మీద లక్ష ప్రదేశాల్లో యోగా చేయాలని సంకల్పించారని... అయితే మన రాష్ట్రంలోనే లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు చేసినట్లయితే రికార్డు స్థాయిలో నిర్వహించగలిగిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాల ఫోటోలను తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా హాజరు కావాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఏదో ఒక గ్రామం, మండలం, నియోజకవర్గ హెడ్ క్వాటర్స్ లో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేలా డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్, డిఎస్డిఓ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ కు సంబంధించి 8 లక్షల రిజిస్ట్రేషన్ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 7.54 లక్షల రిజిస్ట్రేషన్ పూర్తయిందని పెండింగ్లో ఉన్న 46వేల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురువారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని డిఎల్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ నెల 14, 21వ తేదీలలో జరిగే కార్యక్రమం గురించి స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థులందరినీ యోగాంధ్ర యాప్ లో నమోదు చేసి వారికి శిక్షణ ఇచ్చి 14వ తేదీన యోగా కార్యాలయంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కూడా యోగంధ్ర కార్యక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అందరినీ ఉత్తేజ పరచి ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కూటమి ప్రభుత్వం విజయోత్సవ సంబరాలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అపూర్వ మద్దతుతో అఖండ మెజారిటీ సాధించి ఏర్పడిన కూటమి ప్రభుత్వం, నేటితో తొలి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకుంది. గతంలో జరిగిన అరాచక పాలనకు ముగింపు పలుకుతూ, అవినీతి వ్యవస్థ ను రూపుమాపుతూ, ఆర్థిక పతనాన్ని అధిగమించి, పరిపాలనా వ్యవస్థలను గాడిలో పెట్టే దిశగా 'సుపరిపాలన %-% స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యంతో ముందుకు సాగుతున్న చంద్రన్న ప్రభుత్వం మొదటి సంవత్సర చారిత్రాత్మక విజయానికి గుర్తుగా నంద్యాలలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి





ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, విజయోత్సవ సంబారాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవిఆర్ ప్రసాద్ , దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, జనసేన నాయకులు పిడతల సుధాకర్, రవి,మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వైస్ చైర్మన్ దీయ్యాల రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకు సొంత గనులు ఏర్పాటు చేయాలని నంద్యాలలో ధర్నా.

**-ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జే లలితమ్మ. -ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి సుంకయ్య.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**
ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపుమేరకు నంద్యాల సాయిబాబా నగర్ సర్కిల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ..
విశాఖ ఉక్కు కర్మాగారంలో కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో ఉన్న సందర్భముగా వారందరినీ రాష్ట్ర ప్రభుత్వం. ఉక్కు ఫ్యాక్టరీ యాజమాన్యం. తొలగిస్తున్నటువంటి నేపథ్యంలో పరిశ్రమలోని కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావంగా నంద్యాలలో ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా విశాఖ ఉక్కుకు సొంత గనులు ఏర్పాటు చేయాలని అన్నారు విశాఖ ఉక్కును ప్రైవేటు వారికి అమ్మే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కు మన రాష్ట్ర ప్రజలకు గుండెకాయ లాంటిది ఆ పరిశ్రమను




నిలుపుకోవడానికి గతంలో వామపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామాలు చేసి ఆ పరిశ్రమను నిలుపుకోవడం జరిగింది అనేకమంది ప్రాణ త్యాగాలు కూడా చేయడం జరిగింది. ఆస్తులు కూడా పోగొట్టుకోవడం జరిగింది అటువంటి పరిశ్రమను నేడు ప్రైవేట్ వారికి దారా దత్తం చేస్తే ఏఐటీయూసీగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు ఏఐటీయూసీ నాయకులు సుశీలమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు.

**-కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యేల అవినీతికి అడ్డుకట్ట వేయండి.-రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి.**

**- కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**
రాష్ట్రంలో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టిడిపి బిజెపి జనసేన. కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందని. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యేల అవినీతికి అంతులేకుండా పోయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు.విమర్శించారు.
ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ..
రాష్ట్రంలో అధికార కూటమి ప్రభుత్వము కొలువైన ఏడాదిలో 142 హామీలను నెరవేర్చిందని గొప్పలు చెప్పుకుంటుందని ఇచ్చిన హామీలలో పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల మూడు సెంట్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని. రైతులకు పెట్టుబడి సహాయంగా 20 వేల రూపాయలు. మహిళల ఆర్థిక సహకారం ఉచిత బస్సు పథకం. యువతకు నిరుద్యోగ భృతి ఉద్యోగాల



కల్పన. ఆటో కార్మికులకు ఆర్థిక సాయం లాంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కార్మికులకు పని గతంలో ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచడం. విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడం. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపుతామని చెప్పి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న ఉక్కు కార్మికులను అణచవేసే ప్రయత్నం చేయడం. కడప ఉక్కు పరిశ్రమని ఏర్పాటు చేస్తామని హామీని నీరు గార్చడం లాంటి పనులు చేస్తున్నారని అన్నారు.
రాష్ట్రంలో రాయలసీమకు తలమానికరం అయినటువంటి సిద్దేశ్వర అలుగునిర్మాణం చేపట్టమంటే సాధ్యం కానివి బనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేసి రాయలసీమ కు నీళ్లు ఇస్తామని మోస పూరిత హామీలను పక్కనపెట్టి పెండింగ్ ప్రాజెక్టుల పైన పనులు పూర్తిచేయాలని రైతులను ప్రజలను మోసపుచ్చడం మానుకొని ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచాలని రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల చిత్తశుద్ధితో పూర్తిచేయలని అన్నారు.

# తెలుగు, ఆంగ్ల, హిందీలో యోగపై పాట రూపొందించిన వారికి నగదు బహుమతి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 12:**
యోగా సంగీత విభావరికి సంబంధించి తెలుగు, హిందీ, ఆంగ్లంలో పాటను రూపొందించిన వారికి లక్ష రూపాయలు నగదు బహుమతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో యోగ నిర్వహణపై ఆసక్తి ఉన్న వ్యక్తులు పాటను రూపొందిస్తే ఉత్తమ పాట రచయితకు లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని కలెక్టర్



తెలిపారు.యోగ క్రియలపై శ్రద్ధ,ఆసక్తి ఉన్న వ్యక్తులు తెలుగు, హిందీ, ఆంగ్లంలలో పాటను రూపొందించాలన్నారు. జిల్లాలో స్థాయిలో ఎంపికైన పాటలను రాష్ట్రానికి పంపడం జరుగుతోందన్నారు. అందులో మొదటి స్థానం సాధించిన వారికి లక్ష రూపాయల మేరకు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలో ఉన్న వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఈనెల 16వ తేదీ పదివేల మందితో యోగ నిర్వహణ.

**-సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 12:**
యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పదివేల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓ, డిఎంహెచ్ఓ, డిఎస్డిఓ, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ



భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఘనంగా 38 వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు పుట్టినరోజు వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**నంద్యాల తెలుగుదేశం పార్టీ 38 వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొనడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తాటికొండ బుగ్గ రాముడు తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ . తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ తాటికొండ బుగ్గ రాముడు ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు అలాగే వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కృపాకర్, కామిని మల్లికార్జున, నాగేశ్వర రావు, జోసెఫ్, అశోక్, మహేష్, మిద్దె చిన్న హుస్సేన్, దూదేకుల మనోహర్ అలీ, ముహమ్మద్ హుస్సేన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా శక్తి యాప్ పై అవగాహన.

**-శక్తి వాట్సాప్ నెంబర్ "79934 85111.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**
నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం జిల్లాలోని కళాశాలలు, ప్రధాన జన సంచార ప్రదేశాలలో శక్తి యాప్ పై శక్తి టీం బృందాలు అవగాహన కల్పిస్తున్నారు. కళాశాలలో విద్యార్థులకు,రద్దీ ప్రదేశాలలో, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ కాంప్లెక్స్ ,ముఖ్యమైన ప్రదేశాలలో ముమ్మరంగా పర్యటిస్తూ మహిళలు, బాలికలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. మహిళల భద్రత, రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఆవశ్యకత, దాని ద్వారా అందించే సేవలు, నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానం తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన చేపట్టారు. శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 గురించి అవగాహన తెలియజేశారు.ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబరుకు వీడియో కాల్ (లేదా) నార్మల్ కాల్ (లేదా) మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళతాయని, వెంటనే శక్తి బృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందని అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ వాట్సాప్ నంబర్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# విద్యుత్ శాఖ అప్రమత్తతో తప్పిన ప్రమాదం.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 12:**



విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. మహానందిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గాజులపల్లె ...మహానంది రహదారిలోని టోల్గేట్ వద్ద 33 కెవి, 11 కెవి విద్యుత్ లైన్ తోపాటు సాధారణ విద్యుత్తు లైను అనుసంధానంతో ఒకే వరుసలో ఉన్నాయి. దీంతోపాటు అటవీ శాఖ ప్రాంతం అనుసంధానమై ఉండడంతో పెద్ద పెద్ద వృక్షాలు గత నాలుగు రోజుల నుంచి వీస్తున్న పెనుగాలు, వర్షాల వల్ల విద్యుత్తు లైన్ లపై పడే అవకాశం ఉందని ముందే గుర్తించి వాటిని తొలగించే కార్యక్రమం గురువారం చేపట్టారు. విద్యుత్ శాఖ సిబ్బంది చర్యలు చేపడుతుండగానే కొన్ని వృక్షాలు విద్యుత్ తీగలపై పడడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఆ సమయంలో విద్యుత్ లేకపోవడం తో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. విద్యుత్ లైన్ కింద కొన్ని తాత్కాలిక షాపులు మరియు రోడ్డుకు మరోవైపు నివాస గృహాలు వెలసి ఉన్నాయి. విద్యుత్ శాఖ ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తంగా వ్యవహరిస్తూ తొలగించక పోయి ఉంటే ఆ వృక్షాలు విద్యుత్ తీగలు, స్తంభాలపై పడి ఉంటే తీవ్ర నష్టం జరిగి ఉండేదని విద్యుత్ శాఖ ఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు తమ పంట పొలాల వైపు పోయినప్పుడు విద్యుత్ స్తంభాలు నేల వాలిన, విద్యుత్తు తీగలు తెగిపడి ఉన్న వెంటనే తమకు లేదా తమ సిబ్బందికి తెలియజేస్తే వాటిని పునరుద్ధరిస్తామని ఏ ఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## దేవాలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూన్ 12:**



నిన్న రామతీర్థం లో జరిగిన దొంగతనం గురించి పోలీసులతో కోఆర్డినేషన్ చేసుకుంటూ సమాచారాన్ని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హుండీ మరియు ఆభరణాలు ఉన్న దేవాలయాలు అన్నిటిని అలర్ట్ గా ఉంచాలని ఆభరణాలు ఉన్న దేవాలయాలకు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎండోమెంట్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం అయినది. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో ఉన్న అన్ని దేవాలయాలను అలర్ట్ చేయాలని పోలీస్ డిపార్ మెంట్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రామ తీర్థంలో జరిగిన దొంగతనం నిందుతులను తొందరగా పట్టుకోవాలని పోలీసులకు తెలిపిన,ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అలాగే ఎండోమెంట్ లో లేని దేవాలయాలను కూడా అలర్ట్ చేసి ఆ దేవాలయాలకు సంబంధించిన పెద్దమనుషులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపిన ఎమ్మెల్యేభూమా అఖిల ప్రియ తెలిపారు

# టిడిపి పార్టీకి కార్యకర్తలే బలం.

**టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:** టిడిపి పార్టీకి కార్యకర్తలే బలమని టిడిపి సీనియర్ నాయకుడు ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాట్లాడుతూ టీడీపీ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కష్టపడి పార్టీ కోసం పనిచేసే వారికి తగిన హోదా గుర్తింపు లభిస్తుంది అని అనడానికి నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబుకు ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రైతులకు వర్షం ప్రాణవాయువు వంటిదని రైతు సుభిక్షంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని కమిటీ సభ్యులను కోరారు. నంద్యాల జిల్లాలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ దృష్టికి తీసుకొని వెళ్లారు.

## మోడల్ స్కూల్ లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.

### -ప్రిన్సిపాల్ లక్ష్మణరావు.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 12:**



మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల నందు 7,8,9 ఇంటర్ లో మిగిలిన సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ ను విద్యాశాఖ విడుదల చేసిందని ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు రావు ఒక ప్రకటనలో తెలిపారు. 7,8,9, ఇంటర్ లో ప్రవేశ పొందాలని అనుకున్నవారు ఈ నెల 20 వ తేదీ లోపు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 7 వ తరగతి లో ఓసీ జనరల్ 2 , 8 వ తరగతిలో ఓసీ జనరల్ 1, 9 వ తరగతిలో ఎస్సీ జనరల్ 1, సీట్లు ఉన్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసిన విద్యార్థులు అప్లికేషన్ ఫారం ను స్కూల్ నందు అందించాలన్నారు. సీట్ల కేటాయింపు కొరకు ఈ నెల 23 న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే 9492406058, 9502429106 నెంబర్లకు ఫోన్ చేయవచ్చున్నారు.

## ప్రభుత్వం, పాలకులు మారినా..

# అధికారుల తీరు మారేనా..?





- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ..దుర్గంధ భరితం.
- బిక్కుబిక్కుమంటూ మెట్టవాసుల జీవనం.
- నీటి కుంటను తలపిస్తున్న డ్రైనేజీ కాలువ.
- వర్షం పడితే ఇళ్లల్లోకి మురుగు నీరు.
- మురుగు నీరు పారే విధంగా చర్యలు చేపట్టండి.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 12:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు డ్రైనేజీ మురుగు సమస్యతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు నిర్మించిన డ్రైన్లు అసంపూర్తిగా ఉండడంతో, డ్రైనేజీ కాలవల్లోని మురుగునీరు ఎక్కడికి అక్కడే నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మెట్టవాసులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.ప్రభుత్వం మారిన, పాలకులు మారిన, అధికారులు ఎవ్వరు పట్టించుకోవడంలేదని ఎక్కడి సమస్య అక్కడే ఉందని తెలిపారు. డ్రైన్లు అసంపూర్తిగా ఉండటంతో డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, ఎక్కడి నీరు అక్కడే నిలబడి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. వర్షాలు కురిసినప్పుడు డ్రైనేజీ లోని మురుగునీరు ఇళ్లల్లోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీంతో దోమల దోమల విజృంభన ఎక్కువైంది. ఈ డ్రైనేజీ మురుగునీరు నిలబడిపోవడంతో, దోమలు బాగా వృద్ధి చెంది, రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న జిల్లా యంత్రాంగం మాత్రం ఆ దిశగా దృష్టి సారించడం లేదు అని చర్చించుకుంటున్నారు. నంద్యాల–గాజులపల్లె రహదారిలోని ఆర్ అండ్ బి అధికారులు నిర్మించిన డ్రైన్లు అసంపూర్తిగా నిర్మించడంతో, మురుగునీరు నిలబడి పోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎటు చూసినా చెత్త చెదారంతో పేరుకో పోయి దోమలకు ఆవాసంగా మారి మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోతున్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చలనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# సేవకు ప్రతిఫలం..

## మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు.!



- ప్రజాసేవకు అంకితమైన గుంటు పల్లి కుటుంభం.
- టీడీపీ ఆవిర్భావం నుంచి టీడీపీ విజయానికి కృషి చేస్తున్న కుటుంబం.
- తండ్రి కోరిక నెరవేర్చిన హరిబాబు.టీడీపీలో కష్టానికి ప్రతిఫలం లభిస్తుంది.
- ఎం. ఎం.డి.ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్12:**
తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే పదవులు వస్తాయి అనేందుకు ఉదాహరణ గుంటుపల్లి కుటుంబం.ఆ కుటుంబం లోని అందరూ ప్రజాసేవకు అంకితం అయ్యారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భయం నుంచి ఆ కుటుంబం టీడీపీ విజయానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.వివాదాలకు దూరంగా ఉంటూ,అందరితో కలుపుగోలు తనంతో ఉంటూ ప్రజలకు,రైతులకు,కార్యకర్తలకు తోచిన సహాయం చేస్తూ అందరితో సెహబాష్ అనిపించుకున్నారు.తెలుగుదేశం పార్టీలో 40 ఏళ్లుగా ఉంటూ ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా ఆదరక,బెదరక పార్టీని నమ్ముకున్నారు.ఒకరు కాదు ముగ్గరు ఆ ఇంత పేరిణి నమ్ముకోవడంతో పదవులు దరిచేరాయి.పదవులు వచ్చినా రాకపోయినా పార్టీ విజయానికి కృషిచేస్తూ,ప్రజా సేవకు అంకితం కావడం,అంకిత భావాన్ని దృష్టిలో పెట్టుకొని నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి నీ గుంటుపల్లి హరిబాబు కు వరించింది.2024 ఎన్నికల్లో ఎం.ఏం.డి.ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.తండ్రి వెంకటేశ్వర్లు కోరికను హరి బాబు తీర్చారు.వివరాల్లోకి వెళితే సినీనటుడు నందమూరి తారక రామారావు పేద ప్రజల సమస్యలు చూసి చలించి తెలుగుదేశం పార్టీని స్థాపించారు.ఎన్నికల్లో భారీ విజయం సాధించారు.ఎన్టీఆర్ పాలనలో ప్రజలకోసం పాటు పడడంతో ఎందరో వివిధ పార్టీలకు చెందిన వీరాభిమానులు టీడీపీ లో చేరారు.చిన్న తనం నుంచి ప్రజా సేవ చేస్తున్న గుంటుపల్లి వెంకటేశ్వర్లు టీడీపీ లో చేరారు.నాటి నుంచి పార్టీ విజయానికి తన వంతు సహకారం అందించారు.గతంలో కర్నూల్ జిల్లాలో చురుకుగా పనిచేయడంతో జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.పార్టీ కోసం కష్టపడడంతో నంద్యాల మండలం చాబోలు సహకార సంఘం ఉపా దక్ష్యులుగా 1994 లో పనిచేశారు.అక్కడినుంచి 1995 లో రైతు నగర్ ఎంపీటీసీ మెంబర్ గా,మండల విప్,కర్నూల్ జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులుగా మంచి గుర్తింపు తెచ్చుకొని ప్రజా సమస్యలను పరిస్కరించడంతో అందరి దృష్టిలో పడ్డారు.2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆయనను కాంగ్రెస్ పార్టీలో చేరాలని సాదరంగా ఆహ్వానించినా టీడీపీ తప్ప ఏ పార్టీలో చేరను అని ఖరా ఖండిగా చెప్పారు.2006 లో రైతునగర్ గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు.అనంతరం నంద్యాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా,కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం ఉపాదక్ష్యులుగా పనిచేశారు.గుంటుపల్లి వెంకటేశ్వర్లు సతీమణి కోటేశ్వరమ్మ 1980 నుంచి 1987 వరకు నంద్యాల మండల సమితి కో అప్షన్ మెంబర్ గా పని చేశారు.హరిబాబు ఊహ తెలిసినప్పటి నుంచి తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ,పార్టీకి ,ప్రజలకు సేవలు చేయడం ఆయన మనసులో అప్పటినుంచి టీడీపీ వీరాభిమాని అయ్యారు.తల్లిదండ్రులకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉంటూ అందరితో కలుపుకొని పోయి వివాదాలకు దూరంగా ఉండేవారు.పదవులు వచ్చినా రాకపోయినా టీడీపీ నాయకుల విజయానికి కృషి చేసేవారు.గుంటుపల్లి హరిబాబు కు 2020 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పదవి లభించింది.రైతు కుటుంబంలో పుట్టడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పార్టీ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యలు వివరించారు.రైతుసమస్యలపై అవగాహన ఉండటాన్ని పార్టీ మరో సారి గుర్తించి 2023 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర ఉపాదక్ష పదవి ఇచ్చారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడు 2023–2024 సంవత్సరం ఎన్నికల్లో భాగంగా పలు నియోజకవర్గాల్లో పరిశీలకులుగా నియమించారు. పార్టీ అధ్యక్షుడు నిర్ణయం మేరకు కొత్త ప్రదేశాలు అయినప్పటికీ గ్రౌండ్ లెవల్లో రిపోర్ట్ ను అధిష్టానంకు పంపించడం శాయశక్తులా సఫలీకృతులు అయ్యారు.టీడీపీ శ్రేణులు పడిన కష్టానికి కూటమి ప్రభుత్వం విజయం సాధించింది.పార్టీకి కృషి చేసిన వారికి సముచిత స్థానాలు కల్పించడంలో కొంత జాప్యం జరిగినా టీడీపీ నీ నమ్ముకున్న గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా అధిష్టానం ప్రకటించింది.గత ఎన్నికల్లో నంద్యాల టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.ఎం.డి.ఫరూక్ విజయంలో హరిబాబు ఒకరు.ప్రస్తుతం మార్కాపురం నియోజకవర్గం పరిశీలకుడిగా ఉన్నారు.నంద్యాల జిల్లాల్లో ఇతర పార్టీల్లో చేరకుండా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పదవులు పొందిన వారిలో ప్రథమ స్థానంలో ఎం.ఎం.డి.ఫరూక్ కుటుంభం తర్వాత గుంటుపల్లి కుటుంబం రెండవస్థానంలో ఉండటం విశేషం.ఎన్నికల ముందు నాలుగు నెలలు పార్టీ ఆదేశాల మేరకు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఎండను లెక్కచేయకుండా ఉదయం నుంచి రాత్రి వరకు పలువురిని కలుస్తూ ఖర్చుకు వెనకాడకుండా ఫరూక్ విజయానికి కృషిచేశారు.వివాదాలకు దూరంగా ఉండడం అందరి నీ కలుపుకుంటూ చేదోడు,వాదోడుగా ఉండేవారు.నిరంతరం పార్టీకోసం సేవలందించిన గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి లభించింది.ఈ సందర్భంగా పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నీ నమ్ముకున్న వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.మంత్రులు ఎన్.ఎం.డి.ఫరూక్,నారా లోకేష్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,ప్రజలకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.రైతునగర్ లో సంబరాలు మొదలయ్యాయి.కార్యకర్తలు టపాసులు పేల్చి,మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రమాణస్వీకారం వేళ పేలిన మాటల...తూటాలు.

-శిల్పా కుటుంబం కబ్జా పై గళమెత్తిన నాయకులు. -టీడీపీ నాయకులను నవ్విస్తూ...చురకలేసిన ఏవీ సుబ్బారెడ్డి.











**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**

నంద్యాల మార్కెట్ యార్డ్ లో నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు ఎం.ఎం.డి.ఫరూక్ సమక్షంలో చైర్మెన్ గా గుంటుపల్లి హరిబాబు, వైస్ చైర్మన్ గా రంగప్రసాద్,డైరెక్టర్లుగా స్వామి నాయక్,అజ్మీర్,నూర్ భాష,నాగ కుమార్,ప్రమీల, విజయగౌరి,అనసూయ, నాగలక్ష్మి,లీలావతి,నాగమ్మ, మదర్ సాహెబ్,పబ్బతి రవికుమార్,సుమలతలతో దైవ సాక్షిగా ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా పలువురు నాయకుల మస్తు తూటాల్లా పేలడంతో కొందరు నాయకులు చూస్తూ ఉండిపోయారు.ప్రధానంగా శిల్పా కుటుంభం మార్కెట్ యార్డ్ రూముల,గౌడౌన్లు తక్కువ ధరకు తీసుకోవడం,గడువు పూర్తయినా ఖాళీ చేయలేదని వెంటనే ఖాళీ చేయించి ఆ రూముల రైతులకు కానీ పండ్లు,పూలు అమ్ముకునే మైనార్టీ వ్యాపారులకైన ఇవ్వాలని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్, వైస్ ఛైర్మన్,డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ అందరి పార్టీ అన్నారు.తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందని చెప్పడానికి ఉదాహరణ గుంటుపల్లి హరి బాబు కు లభించిన పదవే అన్నారు.అయిదు ఏళ్ళు పార్టీకోసం కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పనిచేశారన్నారు.గతంలో లోకల్ బాడీ,మున్సిపల్ ఎన్నికలు,సర్పంచ్, జెడ్పీటీసీ ఎన్నికల్లో అధికారులను ముందుపెట్టుకుని వైసిపి నాయకులు ఇబ్బందులు పెట్టినా భయపడకుండా పార్టీ విజయానికి కృషిచేశారని గుర్తు చేశారు.ఏడాదిలో నంద్యాల లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పెద్దాయన ఫరూక్ హయంలో జరుగుతున్నాయని అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు తల్లికి వందనం పథకం అమలుచేస్తారని అన్నారు.నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు వస్తాయని అన్నారు.నంద్యాల అభివృద్ధి తెలుగుదేశం హయంలోనే జరుగుతుందని అన్నారు.

రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి అన్నారు.

నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గుంటుపల్లి హరిబాబు నాకు మంచి మిత్రుడు అన్నారు.పెద్దలు ఊరికే సంస్థలు చెప్పరని ,ఆ సామెత నిజమైందని అన్నారు.ఎడమచేతి తో రాసేవారికి అదృష్టం కలిసి వస్తుందనే సమేత నిజం అయిందని అన్నారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన గుంటుపల్లి కి పదవి రావడం రైతులు చేసుకున్న అదృష్టం అన్నారు.రాష్ట్రానికి వైసిపి ప్రభుత్వం పెద్ద భూతం నంద్యాల మార్కెట్ యార్డ్ ముందర ఒక పెద్ద భూతం కుటుంభం ఉందన్నారు.మార్కెట్ యార్డ్ కు సంబంధించి 24 రూములు,గోడాన్ లు తక్కువధరకు ఒకొక్క రూమ్ బాడుగ కేవలం 2700 కు తీసుకొని శిల్పా సహకార,శిల్పా మహిళా బ్యాంక్,రైతు సమైక్య ఏర్పాటుచేశారన్నారు.గడువు ముగిసినా ఖాళీ చేయకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని అన్నారు.గతంలో మార్కెట్ కార్యదర్శికి పిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం,ఖాళీ చేయించకపోవడం విశేషం అన్నారు.ఫోర్జరీ సంతకాలు పెట్టీ రూముల బాడుగకు తీసుకున్నారని నూతన చైర్మెన్ ప్రత్యేక దృష్టి పెట్టీ నెలరోజుల్లో ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు.వారికేమో ఒకొక్క దుకాణం 2700 ,అక్కడే టీ కొట్టు నడుపుకుంటున్న ఆ యజనానికి 25 వేలు బాడుగ ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు.గడువు ముగిసి ఇంకా ఉన్న వారిని ఖాళీ చేయించి రైతులకు కానీ ఫుట్ పాత్ పై పూలు,పండ్లు విక్రయిస్తున్న మైనార్టీ వ్యాపారస్తులకు ఇవ్వాలని కోరారు.గ్రామాలలో ఆయకట్టు రోడ్లు,కాల్వలు, మోరీ లు ఆ గ్రామ రైతులకు ఇస్తే ఎక్కడెక్కడ అవసరమో వారికే తెలుస్తుందని అన్నారు.హైదరాబాద్,విజయవాడ వారికి పనులు కల్పించవద్దు అన్నారు.మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ సహకారంతో అచ్చం నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లాలని కోరారు.మార్కెట్ యార్డ్ కమిటి నెలకు ఒకసారి మీటింగ్ పెట్టుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవం లో ప్రోటోకాల్ మరచిన నేతలు.!

-మరచిపోయారా...కావాలని చేశారా.?

-సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథ రెడ్డి వచ్చినా స్టేజీపై కి ఎందుకు పిలవలేదు.

-నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కు పిలుపు ఉందా లేదా.?

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**

నంద్యాల పట్టణంలో కొందరు నేతలు ప్రోటోకాల్ ను మరచిపోతున్నారా.. .కావాలని చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి.కూటమి ప్రభుత్వంలోబీజేపీ, టీడీపీ,జన సేన పార్టీల్లో కష్టపడి పనిచేసిన నాయకులకు పదవులు వచ్చినా ప్రోటోకాల్ కు అర్హులు కాలేకపోతున్నారు.నేతలు కొందరు పని కట్టుకొని ఇలా చేస్తున్నట్టు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే అభిరుచి మదు గతంలో తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రస్తుత మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు ప్రియ శిష్యుడిగా ఉండేవారు.రాజకీయాల్లో మార్పులు,చేర్పుల నేపధ్యంలో అభిరుచి మధు బీజేపీలో చేరారు.బీజేపీలో కార్యకర్తనుంచి పార్టీకి సేవచేయడంతో నంద్యాల జిల్లా అధ్యక్ష పదవి లభించింది.గత ఎన్నికల్లో సైతం కూటమి ప్రభుత్వ నిభందనలు విస్మరించి ఆయనను టీడీపీ నేతలు కలుపుకోలేక పోయారు.బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక



అభ్యర్థి విజయానికి బిజెపి కార్యకర్తలతో కలిసి పనిచేశారు. గురువారం జరిగిన మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారానికి ప్రోటోకాల్ ప్రకారం ఆయనను పిలిచాల్సివుంది.ఆయనను పిలిచారా, కావాలని పిలవ లేదో అర్థం కానీ పరిస్థితి.ఈ నేపథ్యంలోనే నరహరి విశ్వనాథ రెడ్డి సైతం మొదటి నుంచి తెలుగుదేశం కు వీరాభిమాని.మంత్రి ఫరూక్ కు ప్రతి ఎన్నికల్లో కష్టపడి ఎలాంటి పదవులు ఆశించకుండా పనిచేశారు.పార్టీ కోసం కష్టపడి వారికి పదవులు వస్తుండడంతో బయట పడకుండా లోలోన బాధపడేవారు.కష్టానికి ప్రతిఫలం లేకపోవడంతో వైసిపి పార్టీ తీర్థం తీసుకున్నారు.ఈ నేపథ్యంలోనే సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఆయన కూతురు



బైరెడ్డి శబరి గత ఎన్నికల్లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.బైరెడ్డి కుటుంబం పై అభిమానంతో తిరిగి టీడీపీ లో చేరారు.బైరెడ్డి శబరి వెన్నంటే ఉండి ఆమె విజయానికి కృషిచేశారు. ఎన్నో ఏళ్లుగా పార్టీకి పనిచేసి ఒక్క పదవి రాకపోవడాన్ని బైరెడ్డి శబరి గ్రహించి సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి నరహరి విశ్వనాథ రెడ్డి కి వరించింది.ఈ నేపథ్యంలోనే బైరెడ్డి వర్గం అంటూ దూరంగా పెట్టారు.ఈ రోజు జరిగిన ప్రమాణస్వీకారంకు పిలుపు ఉండడంతో కార్యక్రమానికి హాజరయ్యారు.కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం నరహరి విశ్వనాథ రెడ్డి నీ స్టేజి పైకి పిలవాల్సివుంది.నేతలు వారికి సంబంధించిన వారిని తప్ప ప్రోటోకాల్ ఉన్నవారిని పిలవకపోవడం విశేషం.వక్తల ప్రసంగం ప్రారంభవరకు చూసిన నరహరి విశ్వనాథ రెడ్డి నీ స్టేజి పైకి పిలవకపోవడంతో వెనుతిరిగి వెళ్ళిపోవడం విశేషం.నంద్యాల కూటమి ప్రభుత్వంలో ఏమి జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

# ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా

-రాష్ట్రవ్యాప్తంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 12:**

ఆర్ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్, ఆర్ ఎస్ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాసిరెడ్డి రఘురామిరెడ్డి డిమాండ్ చేశారు

వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ అలాగే మరికొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. 25 వేల నుంచి మూడు లక్షల వరకు నర్సరీ నుంచి పదో తరగతి వరకు అక్రమ వసూలుకు పాల్పడుతున్నారని తెలిపారు. జిల్లాలోని కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా చదువు పేరుతో తల్లిదండ్రుల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నారని పుస్తకాలు,యూనిఫామ్, షూ ఇలాంటి అమ్మకాలు కూడా స్కూల్ ఆవరణంలోనే అమ్ముతున్నారని స్థానిక విద్యాశాఖ అధికారులు అన్ని తెలిసి కూడా ఏమి తెలియనట్టు






వ్యవహరిస్తున్నారని అలాగే ఫిట్నెస్ లేని బస్సులు నడపడంతో పాటు ఇటువంటి అనుమతులు లేకుండా స్కూలు ఆవరణము హాస్టల్ కూడా నడుపుతున్నారని అలాగే జిల్లా వ్యాప్తంగా అనేక విద్యాసంస్థలకు ఎటువంటి గుర్తింపులు లేకపోయినా స్థానిక అధికారుల అండదండలతో విద్యార్థులను చేర్చుకొని విద్యాసంస్థలు నడుపుతున్నారని విచారణకు ఆదేశిస్తే కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలు బయటకు వస్తాయని తమరు దయ తలచి కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల పై విచారణకు ఆదేశించాలని విన్నవిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కమిటీ సభ్యులు ,నరేష్ కుమార్ నాయుడు విష్ణువర్ధన్ , శ్రీకాంత్ నాయుడు,అరుణ్ ,నాగసాయి పాల్గొన్నారు.

# స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ వేడుకలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**




నంద్యాల పట్టణం నందమూరి నగర్ లో స్టార్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవసియ బుడగ జంగాల హాస్టల్ నందు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 12న నిర్వహించుకుంటున్నాము. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు వై. రాజేశ్వరమ్మ పాల్గొని ఆమె మాట్లాడుతూ ఈరోజు బాల కార్మిక పిల్లలు,బడిపేట పిల్లలు, భిక్షాటన పిల్లలు, వీధి బాలలు ఉన్న హాస్టల్ నందు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి పిల్లలు, విద్యార్థులుగా మారడం ఎంతో ఆనందం అన్నారు. ఈరోజు నుండి ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు మొదలగున్నవి ప్రారంభ మగును, ప్రభుత్వము హాస్టళ్లకు పాఠశాలలకు పిల్లలు బాల కార్మికులు కాకుండా, బడి మానివేయకుండా చదువుకోవడానికి పుస్తకాలు, బట్టలు, బూట్లు, బెల్టు,సన్న బియ్యము. మొదలగున్నవి ఉచితముగా అధికారులు కల్పిస్తున్నారు. బాల కార్మికత నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన పెంచడమే దీని ముఖ్య ఉద్దేశం. చిన్నపిల్లలు విద్య, ఆటలు, అభివృద్ధి పొందే వయసులో శ్రమించవద్దని, వారిని హక్కులతో జీవించేలా చేయాలని ఇది గుర్తుచేస్తుంది. బాల కార్మికత అనేది వారి భవిష్యత్తుపై చెడు ప్రభావం చూపుతుంది. ఈ దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వాలు, సంస్థలు, ఎన్జీవోలు కలసి అవగాహనా కార్యక్రమాలు చేపడతాయి. అన్నారు. బాలల హక్కులను కాపాడేందుకు ఇది ఒక శక్తివంతమైన వేదిక ఈ యొక్క కార్యక్రమంలో స్టార్ సొసైటీ. నిర్వాకులు గడ్డం సుబ్బరాయుడు, ఎన్ఐపి రాజు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, పి లక్ష్మీదేవి, సౌజన్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధురాలు పాలకోడేటి శ్యామలాంబ సేవలు చిరస్మరణీయం.

-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 12:** జూన్ 12 న స్వాతంత్ర్య సమరయోధురాలు పాలకోడేటి శ్యామలాంబ జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు పాలకోడేటి శ్యామలాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# బాల్యవివాహాల నిర్మూలణ కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి.

-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



పి.మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 12:** బాల్య వివాహాల రహిత దేశమే మన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని బాల్య వివాహాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లదండ్రులు అవగాహన కల్గి ఉండాలని బాల్య వివాహాల నిర్మూలణకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల పూర్తయినప్పటికీ ఇంకా బాల్యవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల కొన్ని సందర్భాలలో అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రుల కు పూర్తి అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చెయ్యలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రధానంగా కలిగే నష్టాలతోపాటు బాలికల విద్య, ఆరోగ్యంతోపాటు హక్కులపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్ట రిత్య నేరమని బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగితే సామాజిక బాధ్యతగా 100 గాని లేదా సంబంధిత అధికారికి సమాచారం అందించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహాలు తల్లీబిడ్డకు శ్రేయస్కరం కాదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# వ్యవసాయ అనుబంధ శాఖల్లో వివాదాస్పదంగా ఉద్యోగుల బదిలీలు

**అమరావతి, జూన్ 12 ఆంధ్ర ప్రగతి :**



వ్యవసాయ అనుబంధ శాఖల్లో ఉద్యోగుల బదిలీలు, పోస్టింగులు గందరగోళంగా మారాయి. ఒకే స్థానంలో ఐదేళ్లకు మించి పనిచేస్తున్న వారిని, ఎక్కడైనా రెండేళ్లు పనిచేసిన వారిని, ఆరోగ్య కారణాలతో బదిలీ కోరుకున్న వారిని బదిలీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలిస్తే.. కొందరు ఉద్యోగుల విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగింది. సిఫారసులతో బదిలీలు చేసేసిన ఉన్నధికారులు.. కొందరిని అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ పేరుతో ఇష్టారాజ్యంగా బదిలీలు చేసి, పలువురికి పోస్టింగ్‌లు చూపలేదు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల్లో దశాబ్ద కాలంగా ఒకే కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను కదిలించకుండా, జిల్లాల్లో ఐదేళ్లు దాటని ఉద్యోగులను మార్చడం వివాదస్పదమైంది. బదిలీల కౌన్సెలింగ్ జాబితాలో తమ స్థానాలను ఖాళీ పోస్టులుగా చూపకుండానే మరొకరికి పోస్టింగ్‌లు ఇచ్చి, తమకు మాత్రం పోస్టింగ్‌లే ఇవ్వలేదని పలు శాఖల ఉద్యోగులు వాపోతున్నారు. ఓవైపు మంత్రులు, ఎమ్మెల్యేల సిఫారసులతో బదిలీలు, పోస్టింగ్‌లు ఇచ్చిన ఉన్నతాధికారులు.. బదిలీల జీవోకు విరుద్ధంగా వ్యవహరించారన్న విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయశాఖలో కొన్ని పోస్టుల విషయంలో అధికార పార్టీ నేతల సిఫారసులను పక్కన పెట్టేసి, ఓ యూనియన్ నేత ఒత్తిళ్లతో పోస్టింగ్‌లు మార్చేసినట్లు తేలింది. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేశ్‌కు తెలియకుండానే బదిలీలు, పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో మళ్లీ మార్పులు చేసినట్లు సమాచారం. వ్యవసాయ శాఖ డైరెక్టరేట్‌లో ఐదేళ్లు దాటి పనిచేస్తున్న ఉద్యోగిని ఇప్పుడు కూడా మార్చకుండా, అక్కడే కొనసాగించడంతో ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పశుసంవర్ధక శాఖలో ఐదేళ్లు దాటని తమను మార్చారని ఉత్తరాంధ్రకు చెందిన పశువైద్య దంపతులు.. మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి జోక్యంతో ఒకరి సమస్యకు పరిష్కారం చూపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కూటమి ప్రభుత్వం సుపరిపాలన వైపు అడుగులు.

-గత ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి.
-సూపర్ సిక్స్ పథకాలు అమలే లక్ష్యంగా ముందుకు.
-ఏడాది పాలన లో మైనారిటీలకు మహర్దశ.
-కర్నూల్లో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటుకు చర్యలు.
-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 12:**
ఐదేళ్ల గత ప్రభుత్వ అరాచక పాలనలో రాష్ట్ర%శీ% అధోగతిపాలైందని, అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం నేతృత్వంలో సుపరిపాలనవైపు వేగంగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి ఒక ఏడాది పూర్తి అయిన సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు,పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మంత్రి ఫరూక్ ను కలిసి పుష్ప గుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్ధవంతంగా అమలుచేసి క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలందరికీ అందేలా చేయడమే లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ. 5434 కోట్ల భారీ బడ్జెట్ కేటాయింపుతో
మైనారిటీలకు మహర్దశ వైపు అడుగులు పడ్డాయని అన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి రూ. 45 కోట్లు చెల్లింపులుతో పాటు పాస్టర్లకు కూడా పెండింగ్ వేతనాలకు రూ. 29. 56 కోట్లు చెల్లించడం జరిగిందని అన్నారు. ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏపీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ల ద్వారా మైనారిటీలకు స్వయం ఉపాధి కోసం రూ. 342.52 కోట్లు( రూ. 169.50 కోట్లు ప్రభుత్వ నిధులు,రూ. 173.20 కోట్లు బ్యాంకు రుణం) రాయితీ రుణాల కోసం లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ఇమాములను ప్రభుత్వ ఖాజీలుగా నియమించడం, గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన వక్ఫ్ బోర్డు ను పునర్మించామని అన్నారు. కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవడంలో భాగంగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించడం కూడా జరిగిందన్నారు. మృతి చెందిన న్యాయ వాదుల కుటుంబాలకు రూ. 92 లక్షలు గ్రాంట్ ను పరిహారం రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు 60 నుంచి 61 సంవత్సరాలకు పెంచడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. న్యాయమిత్ర కింద జూనియర్ లాయర్లకు ఇచ్చే స్టైఫండ్ రూ 5000 నుండి రూ. 10000 కు పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, న్యాయశాఖ ప్రతిభా దేవి, వక్ఫ్ సర్వే కమిషనర్ షరీన్ బేగం, వక్ఫ్ సీఈఓ మహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ శేఖర్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ శుబ్లి, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# మానసికంగా చచ్చిపోయాను

**: పేర్ని నేని కంటతడి -తన కుటుంబాన్ని వేధిస్తున్నారన్న పేర్ని నాని**

**నమ్మిన వ్యక్తే తనను మోసం చేశాడని ఆవేదన -తన పరిస్థితి పగవాడికి కూడా రాకూడదని వ్యాఖ్య**

**జూన్ 12 ఆంధ్ర ప్రగతి :**
వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వరకు వైసీపీ కేడర్‌పై దాడులు చేయించారని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం మాయమాటలతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని పేర్ని నాని విమర్శించారు. జూన్ 4వ తేదీన గెలిచి 12వ తేదీ దాకా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయకపోవడానికి కారణం.. ఆ మధ్య రోజుల్లో వైసీపీ కార్యకర్తలపై దాడులు చేయడానికే అని ఆయన అన్నారు. టీడీపీ శ్రేణులు ఇష్టానుసారం రెచ్చిపోయాయని, జగన్ జెండా మోసిన ప్రతి కార్యకర్త ఇంట్లోకి జువ్వలు, టపాసులు కాల్చి ఇంట్లో వేసి పైశాచిక ఆనందం పొందారని, భౌతిక దాడులకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సొంత టోల్ గేట్ పెట్టి డబ్బులు వసూలు చేశారంటూ కాకాణి గోవర్ధన్‌పై, బందరులో ఎవరో తలలు పగలుకొట్టారని కొడాలి నానిపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. తన మీద, తన భార్య మీద కూడా రేషన్ బియ్యం కేసు పెట్టారని నాని వాపోయారు.

రేషన్ బియ్యం కేసుకు సంబంధించి పేర్ని నాని వివరణ ఇస్తూ, "నేను, నా అత్త మామలు కలిసి అద్దెకు ఇవ్వడానికి ఆ గోదాములు కట్టాం. నేను నమ్మిన వ్యక్తిని అక్కడ పెడితే... ప్రభుత్వ ఉద్యోగులు, అతను కలిసి తప్పు చేశారు. గోదాములు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బస్తాలు తరలింపులో తేడా వస్తుందని ఆ వ్యక్తి చెప్పాడు. తేడా వచ్చిన ఆ సొమ్ము కడతామని చెప్పాం. దీంతో జాయింట్ కలెక్టర్ లెటర్ రాసుకున్నారు.



లెటర్ పైకి వెళ్లిన తర్వాతే అసలు కథ మొదలైంది" అని తెలిపారు. గోదాములో బియ్యం కొరత ఉంటుందని, ఫైన్ కట్టాలని జాయింట్ కలెక్టర్ చెప్పారని, రూ. కోటి 80లక్షలు కట్టాలని చెబితే, కోటి రూపాయలు అదే రోజు కట్టామని, మిగిలింది రెండు రోజుల్లో కడతామని చెప్పినా, అనూహ్యంగా అదే రోజు క్రిమినల్ కేసు పెట్టారని ఆయన వివరించారు. ఆంధ్రజ్యోతిలో వార్త వచ్చిందనే కారణంగానే కేసు పెట్టారని ఆరోపించారు. "22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పట్టుకున్నామని 'సీజ్ ద గోడౌన్' అన్నారు. కోర్టుకు వెళితే ఫైన్ కట్టించుకుని వదిలేయమని చెప్పింది" అని గుర్తు చేసుకున్నారు.
"పౌర సరఫరాల శాఖ చరిత్రలో ఎవరి మీద కేసులు లేవు... ఒక్క నా మీద తప్ప. నా దగ్గర పని చేసే వ్యక్తే నన్ను ముంచేశాడని తర్వాతే తేలింది. నా పరిస్థితి పగోడికి కూడా రాకూడదు. మానసికంగా ఆరోజే చచ్చిపోయా" అంటూ పేర్ని నాని భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టారు. తన భార్యను పిలిచి సీఐ ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, "మీ టైం నడుస్తోంది.. నడవనివ్వండి.. కచ్చితంగా మాకు ఒక రోజు టైం వస్తుంది అనుకున్నా" అని అన్నారు. తన భార్యకు బెయిల్ వచ్చే వరకు మాట్లాడవొద్దని లీగల్ టీం కోరిందని, అందుకే ఇన్నాళ్లూ మౌనంగా ఉన్నానని తెలిపారు. రాజకీయాల్లో తిరిగే వాళ్ల భార్యల పేరుతో వ్యాపారాలు పెట్టొద్దని ఆయన సూచించారు. నా భార్యని తీసుకొని రెండు రోజులుగా తిరుగుతూనే ఉన్నా అని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇటీవల 'నకిలీ ఇళ్ల పట్టాల కథ కంచికి చేరేనా?' అంటూ ఈనాడు పత్రికలో వచ్చిన వార్తపై పేర్ని నాని మండిపడ్డారు. ఈనాడు తప్పుడు రాతలు రాస్తోందని విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఏప్రిల్ 8వ తేదీన జగన్ పబ్లిక్ మీటింగ్‌లో మచిలీపట్నంకు సంబంధించి పోర్ట్, ఇళ్ల పట్టాల సమస్యను ప్రస్తావించామని, అధికారంలోకి రాగానే రైతుల నుంచి నవ్వుతూ భూములు తీసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. గిలకలదిండిలో స్థలాలు ఇవ్వాలంటే కోర్టు కేసు వేశారని, అయినా కూడా 15,400 మందికి పట్టాలు ఇచ్చామని చెప్పారు. గత 40 ఏళ్లుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఉంటున్న వాళ్లలో 819 మందికి కూడా పట్టాలు ఇచ్చామని వివరించారు.
"అది బందరులో అచ్చు అయిన పట్టా. 19,410 మంది లబ్ధిదారులకు ఆన్ లైన్ అయి.. సచివాలయం నుంచి మున్సిపల్, అక్కడ నుంచి ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, సీసీఎల్ఏలో అప్రూవ్ అయ్యింది. అప్లికేషన్ నంబర్ల నుంచి వాటి సరిహద్దులతో సహా ఆన్ లైన్‌లో అన్ని వివరాలు ఉన్నాయి" అని పేర్ని నాని స్పష్టం చేశారు. "జగన్ పట్టాలు పంచినప్పుడు.. నకిలీ పట్టాలు ముద్రించాల్సిన అవసరం ఏముంది?" అని ప్రశ్నించారు. 500 ఎకరాలకు సంబంధించి పొలం అమ్మిన ప్రతి రైతు దగ్గరకి పోలీసులు వెళున్నారని, ఎంతకు అమ్మారు, పేర్ని నానికి కమిషన్ ఇచ్చారా అని అడుగుతున్నారని ఆరోపించారు. "ఇళ్ల పట్టాలు కొన్న విషయంలో జైల్‌లో వేస్తామని అన్నారుగా. మరి ఇప్పటిదాకా ఎందుకు వేయలేకపోయారు?" అని నిలదీశారు. తాను పట్టాలు పంచిన సందర్భంలో తన పక్కన కమిషనర్, ఎమ్మార్వో సునీల్ కూడా ఉన్నారని, మరి ఆ ఎమ్మార్వోకి తెలియకుండా, ఆయన సంతకం పెట్టకుండా పట్టాలు ఎలా పంచిపెడతారని ప్రశ్నించారు. "ఆ సంతకాలు ఎమ్మార్వో సునీల్‌వి కాదని చెప్పే దమ్ముందా? ఫోరెన్సిక్ ల్యాబ్ పరీక్షలకు సిద్ధమేనా?" అని పేర్ని నాని సవాల్ విసిరారు.

# డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

**ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు**

అహ్మదాబాద్,**జూన్ 12 ఆంధ్ర ప్రగతి** :గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్



787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

# ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

హైదరాబాద్,**జూన్ 12 ఆంధ్ర ప్రగతి** :అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
-----

# విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

**మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం**

అమరావతి,**జూన్ 12 ఆంధ్ర ప్రగతి** : అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు-ంబాలకు, సిబ్బంది కుటు-ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు- తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు-ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు. మృతుల కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కేంద్రానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# మోగిన బడిగంటలు

**ముగిసిన వేసవి సెలవులు -తెరుచుకున్న స్కూళ్లు**



హైదరాబాద్,**జూన్ 12 ఆంధ్ర ప్రగతి** : ): బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

# అహ్మదాబాద్ విమాన దుర్ఘటన

**ఎపి ప్రభుత్వ విజయోత్సవ సభ నేటికి వాయిదా**

అమరావతి,**జూన్ 12 ఆంధ్ర ప్రగతి** : అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను శుక్రవారానికి వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాం÷-రతిని వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం గురువారం సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కాగా.. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది కలిసి మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రుపానీ కూడా మరణించారు.

# కందిపప్పు సేకరణ గడువు 15 రోజులు పొడిగింపు



అమరావతి,**జూన్ 12 ఆంధ్ర ప్రగతి** : :రాష్ట్ర రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వివాదాలకు చెక్.. సీఎం చంద్రబాబుతో

# సినీ పెద్దల భేటీకి ముహూర్తం ఖరారు




ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు సమస్యలు, వివాదాలకు త్వరలో తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. సీఎం చంద్రబాబుతో సినీ పరిశ్రమకు చెందిన కీలక వ్యక్తుల సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ భేటీతో ప్రస్తుతం నెలకొన్న అనేక అపరిష్కృత అంశాలకు ఒక ముగింపు లభిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది కావస్తున్నా, సినీ పరిశ్రమ పెద్దలతోగానీ, ప్రభుత్వ అధికారులతోగానీ ఇప్పటివరకు సరైన చర్చలు జరగలేదన్న అసంతృప్తి కొంతకాలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నటుడు, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల ఈ విషయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇంతకాలమైనా ముఖ్యమంత్రితో అధికారిక సమావేశం జరగకపోవడంపై ఆయన గట్టిగానే తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు ఈ మేరకు అప్పాయింట్ మెంట్ ఖరారైనట్లు సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. త్వరలో జరగనున్న ఈ సమావేశం, సినీ పరిశ్రమకు ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష చర్చలకు వేదిక కానుంది. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక విషయాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా, ఇటీవల కొన్ని పెద్ద సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరలు, ప్రత్యేక ప్రదర్శనలకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో ఈ అంశాలపై స్పష్టత వస్తుందని ఆశిస్తున్నారు. చాలాకాలంగా టాలీవుడ్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మధ్య ఉన్న సత్సంబంధాలకు కొంతకాలంగా అడ్డంకిగా మారిన వివాదాలకు ఈ సమావేశంతో ఎండ్ కార్డ్ పడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## కొణిదెల నిహారిక 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్'

# నుంచి కాస్టింగ్ కాల్...



నటిగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన కొణిదెల నిహారిక, నిర్మాతగానూ తనదైన ముద్ర వేస్తున్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' అనే నిర్మాణ సంస్థను స్థాపించి, విభిన్నమైన కథాంశాలతో చిత్రాలను నిర్మిస్తూ కెరీర్‌లో చురుగ్గా ముందుకు సాగుతున్నారు. తాజాగా ఈ సంస్థ నుంచి మరో కొత్త సినిమా రాబోతోంది. ఈ సినిమా కోసం కొందరు బాల నటుల అవసరం ఉందని తెలుపుతూ, కాస్టింగ్ కాల్‌ను అధికారికంగా ప్రకటించారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నిర్మిస్తున్న తమ ప్రొడక్షన్ నెం. 2 చిత్రంలో నటించేందుకు చిన్నారుల కోసం అన్వేషణ మొదలుపెట్టినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ముఖ్యంగా 3 నుంచి 6 సంవత్సరాల వయసున్న బాలికలు ఈ సినిమాలోని పాత్రలకు కావాలని వారు తెలిపారు. కెమెరాను ఇష్టపడే, నటన పట్ల ఆసక్తి, ప్రతిభ కనబరిచే చిన్నారులకు ఇది ఒక మంచి అవకాశం అవుతుందని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ కాస్టింగ్ కాల్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను కూడా తెలియజేశారు. తమ పిల్లలను ఈ సినిమాలో నటింపజేయాలనుకునే తల్లిదండ్రులు, వారి ప్రొఫైల్స్‌ను **pinkelephantpictures2@gmail.com** అనే ఈమెయిల్ చిరునామాకు పంపించాలని సూచించారు. ప్రొఫైల్స్ పంపేందుకు మరో మార్గంగా 9100480537 అనే వాట్సాప్ నంబర్‌ను కూడా అందుబాటులో ఉంచారు. "మీ చిన్నారితోనే తదుపరి పెద్ద కథ ప్రారంభం కావచ్చు" అంటూ చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో ఈ ప్రకటన వెలువరించారు. ఈ చిత్రానికి నిహారిక నిర్మాత కాగా, మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్నారు. త్వరలోనే ఇతర తారాగణం, టెక్నీషియన్ల వివరాలు ప్రకటించనున్నారు.

# రూమర్లకు చెక్..

## త్రివిక్రమ్ తదుపరి సినిమాలపై నాగవంశీ క్లారిటీ



ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేపట్టబోయే తదుపరి చిత్రాలపై సినీ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అల్లు అర్జున్, రామ్ చరణ్ తదితర స్టార్ల పేర్లు వినిపించాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ నిర్మాత నాగవంశీ తాజాగా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ లైనప్‌పై వస్తున్న ఇతర కథనాలపై నిర్మాత నాగవంశీ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ద్వారా స్పందించారు. "త్రివిక్రమ్ గారి తదుపరి రెండు ప్రాజెక్టులు వెంకటేశ్, జూనియర్ ఎన్టీఆర్ అన్నతో ఖరారయ్యాయి. మిగిలినవన్నీ కేవలం ఊహాగానాలే. త్రివిక్రమ్ గారి ఏ ప్రాజెక్ట్ ఖరారైనా నేనే అధికారికంగా ప్రకటిస్తాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ ముందుగా వెంకటేశ్‌తో ఒక సినిమా పూర్తి చేసి, ఆ తర్వాత జూనియర్ ఎన్టీఆర్‌తో పౌరాణిక చిత్రాన్ని ప్రారంభిస్తారని స్పష్టమైంది. దీంతో ఇతర హీరోలతో త్రివిక్రమ్ సినిమాలు చేయనున్నారంటూ వస్తున్న వార్తలు కేవలం వదంతులేనని తేలిపోయింది. మరిన్ని అధికారిక వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది.

ఇక, హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై త్రివిక్రమ్ దర్శకత్వంలో తారక్ కథానాయకుడిగా ఓ సోషియో-మైథలాజికల్ ఫాంటసీ చిత్రం రూపుదిద్దుకోనుందని సమాచారం. పౌరాణిక పాత్రలో ఎన్టీఆర్ నటించనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి.

# 'మిత్రమండలి' టీజర్.. నవ్వులే నవ్వులు!



టాలీవుడ్ యువ నటులు ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రల్లో మిత్రమండలి మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ కామెడీ ఎంటర్టైనర్ మూవీగా ఎస్ విజయేందర్ దర్శకత్వం వహిస్తుండగా, సోషల్ మీడియా ఫేమ్ నిహారిక ఎన్.ఎం. ఫిమేల్ లీడ్ రోల్ లో యాక్ట్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ సమర్పణలో కల్యాణ్ మంతిన, భానుప్రతాప, డా. విజయేందర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రీ లుక్, ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ ను జరుపుతున్న మేకర్స్, మరో అప్డేట్ ఇచ్చారు. రీసెంట్ గా అనౌన్స్ చేసిన విధంగా గురువారం మిత్రమండలి మూవీ టీజర్ ను రిలీజ్ చేశారు. వరల్డ్ అండ్ గ్యాంగ్ ఆఫ్ మిత్రమండలి అంటూ బన్నీ వాస్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం టీజర్.. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తోంది. మూవీలో ఎంత కామెడీ ఉంటుందో టీజర్ ద్వారా అర్థమవుతుంది. ఇదొక మంచి మ్యాచ్ ఆడటానికి అనుకూలమైన వాతావరణం టీజర్ స్టార్ట్ అయింది. ఈ బ్యాట్స్ మెన్ పైనే అన్ని హోప్స్ పెట్టుకొన్న బౌలింగ్ టీమ్.. అండర్ 19లో 20 ఇయర్స్ గా ఆడుతున్న స్పిన్ బౌలర్.. వికెట్ కీపర్ ఉత్సాహం చూస్తుంటే అన్ని గోల్స్ ఆపేలా ఉన్నాడు.. ఈ ఫీల్డర్ బౌండరీని వదిలేసి తెలివిగా తన బంతుల్ని కాపాడుకున్నాడు.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోకుండా.. ఫీల్డింగ్ ఎంచుకుంది అంటూ లీడ్ రోల్స్ ను మేకర్స్ పరిచయం చేశారు. వారంతా బ్యాట్ లేకుండా క్రికెట్.. బోర్డు లేకుండా క్యారమ్స్ ఆడతారు.. ఎవరో ఒకరిని వెర్రి పప్ప చేస్తారని మాట్లాడుకుంటూ కనిపిస్తారు. ఆ తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్ గా సత్య రంగంలోకి దిగుతారు. అప్పుడే స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ ఎస్ ఐ గా ఎంట్రీ ఇస్తారు. ఓవరాల్ గా సినిమాలోని రోల్స్ ను మేకర్స్ టీజర్ ద్వారా రివీల్ చేసేశారు. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ క్రేజీ అండ్ ఫన్నీగా ఉంది. సినిమా మాత్రం మంచి ఎంటర్టైన్మెంట్ ను అందించనుందని క్లియర్ గా తెలుస్తోంది. టీజర్ అంతా పంచ్ ల తోనే ఉండగా, డైలాగులు ఫన్నీగా ఉన్నాయి. క్యారెక్టరైజేషన్లు ఇంకా క్రేజీ గా ఉన్నాయి. రన్నింగ్ కామెంట్రీ నవ్వులు పూయిస్తోంది. మొత్తానికి టీజర్.. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తోంది. మరి సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## దేవుడి దయ వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు: నిఖిల్

యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న 'ది ఇండియా హౌస్' సినిమా చిత్రీకరణలో అపశ్రుతి చోటుచేసుకుంది. శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో నిన్న రాత్రి ఈ ప్రమాదం జరిగింది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదని, తామంతా క్షేమంగా ఉన్నామని హీరో నిఖిల్ తెలిపారు. ప్రమాదం గురించి నిఖిల్ మాట్లాడుతూ, "ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించే ప్రయత్నంలో కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి సమయంలోనే ఈ ఘటన జరిగింది. మా సిబ్బంది తీసుకున్న తక్షణ జాగ్రత్తల వల్ల పెను ప్రమాదం నుంచి బయటపడ్డాం. కానీ, దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. దేవుడి దయ వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు, అందరం సురక్షితంగా ఉన్నాం" అని తెలిపారు.

వివరాల్లోకి వెళితే, శంషాబాద్ సమీపంలో 'ది ఇండియా హౌస్' సినిమా కోసం ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. వారికి వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అయితే, నీటి ప్రవాహానికి సెట్‌లోని విలువైన కెమెరా పరికరాలు, ఇతర సామగ్రి తడిచిపోయి నష్టం వాటిల్లినట్లు సమాచారం.

ఈ సినిమాలో నిఖిల్ సరసన సయీ మంజ్రేకర్ కథానాయికగా నటిస్తుండగా, ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. 1905 కాలం నాటి ప్రేమ, విప్లవం వంటి అంశాలతో కూడిన ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రమాదం కారణంగా చిత్రీకరణకు స్వల్ప అంతరాయం కలిగినప్పటికీ, త్వరలోనే తిరిగి ప్రారంభించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.





# డైరెక్టర్ గా కాజల్

టాలీవుడ్ ఆడియన్స్ ను కట్టిపడేసిన హీరోయిన్లలో చందమామ కాజల్ కూడా ఒకరు. స్క్రీన్ పై ట్రెండీ గా కనిపించడంతో పాటూ హీరోల పక్కన మాస్ స్టెప్పులేస్తూ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన కాజల్ కేవలం సినిమాలే కాకుండా వెబ్‌సిరీస్‌లు, స్పెషల్ సాంగ్స్ కూడా చేస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకుంది. పాన్ ఇండియన్ హీరోయిన్ గాపేరు తెచ్చుకున్న కాజల్, తెలుగు సినిమాల్లో నటించి బాగా పాపులర్ అయింది. మొదట్లో గ్లామరస్ పాత్రల్లో నటించినా, ఆ తర్వాత మగధీర, చందమామ లాంటి సినిమాల్లో మంచి పాత్రలు చేసి మెప్పించిన కాజల్, ఆ తర్వాత తమిళంలో అందాల ఆరబోతకే ఎక్కువగా పరిమితమైంది. మధ్యలో ఒకటి రెండు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసినా అవి ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. 2020లో గౌతమ్ కిచ్లుని పెళ్లి చేసుకుని మధ్యలో కొన్నాళ్ల పాటూ కాజల్ ఇండస్ట్రీకి దూరమైంది. బాబు పుట్టాక మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, ప్రస్తుతం కమల్ హాసన్ చేస్తున్న ఇండియన్3లో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. దీంతో పాటూ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా వస్తున్న మైథలాజికల్ మూవీ కన్నప్పలో పార్వతీదేవిగా నటించింది. ఇవి కాకుండా కాజల్ చేతిలో కొత్త అవకాశాలేమీ లేవు. ఓ వైపు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తూ, మరోవైపు సొంత బిజినెస్ లతో కూడా కాజల్ బిజీగా ఉంది.

అయితే సినిమాల పరంగా తనకు ఛాన్సులు తక్కువైన నేపథ్యంలో మళ్లీ అవకాశాలను దక్కించుకోవాలనే ఆలోచనతో కాజల్ ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే కాజల్ మెగాఫోన్ ను పట్టి డైరెక్టర్ గా సినిమా చేయాలని చూస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ప్రైమ్ టైమ్ లోకి రావాలనే ఆలోచనతో స్వీయ దర్శకత్వంలో హీరోయిన్ గా సినిమా చేయాలని చూస్తోందట.

బాలీవుడ్ లో కమర్షియల్ అంశాలతో ఓ సినిమాను తెరకెక్కించడానికి కాజల్ సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఆల్రెడీ కెరీర్లో స్టార్ స్టేటస్ ను ఎంజాయ్ చేసిన కాజల్ ఇప్పుడు వచ్చిన ఆఫర్లను చేసుకుంటూ, వ్యాపారాలను చేసుకోకుండా అనవసరంగా డైరెక్టర్ గా మారి రిస్క్ చేయడం ఎందుకని ఆమె ఫ్యాన్స్ భావిస్తున్నారు. మరి కాజల్ మనసులో ఏముందో చూడాలి